తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
21 జూన్ 2025
పేజీలు : 08



# శేరిలింగంపల్లి సర్కిల్ ఏసిపికి స్థానచలనం ఎప్పుడో

**సంవత్సర కాలంలోనే 400 అక్రమాలకు పైగా ఈయన ట్రాక్ రికార్డ్**

## గ్రేటర్ కమిషనర్ గారూ కాస్త కన్నెయ్యండి

*ఏళ్లుగా పాతుకుపోయి ఎక్కడికి అక్కడ అక్రమాలకు ఆద్యం పోస్తూ... కోట్ల రూపాయల ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న పలువురు జిహెచ్ఎంసి అధికారులను, ప్రత్యేకించి టౌన్ ప్లానింగ్ విభాగంలో బాగా వేసిన ఆయా సర్కిల్లో అసిస్టెంట్ సిటీ ప్లానర్(ఏసిపి)లు, టిపిఎస్ లు, ఇతర అధికారులను గ్రేటర్ కమిషనర్ కర్ణన్ ఉన్నఫలంగా మార్చిన విషయం విధితమే. దీంతో స్థానచలనం జరిగిన ప్రాంతాలలో తప్పకుండా అవినీతి తగ్గి అధికారుల విధులలో పారదర్శకత పెరుగుతుందనేది స్థానిక ప్రజల అభిప్రాయం. సాధారణంగా గ్రేడ్ వన్ అధికారులు, గెజిటెడ్ స్థాయి అధికారులు తాము పనిచేస్తున్న ప్రాంతంలో రెండు మూడు సంవత్సరాలకు మించి పనిచేయడం కష్టమే. ఎందుకంటే అప్పటికే వారు తమ విధులు, ప్రజా పాలన పరిధిలో ప్రభావితం చేయగల స్థాయికి చేరుకుంటారనేది ఉన్నతాధికారుల అభిప్రాయం. ఇందులో భాగంగానే ఎలాంటి మచ్చ లేకుండా, ప్రజల మన్ననలు అందుకుంటూ తమ విది ధర్మాన్ని నిర్వహించే అధికారులను రెండు, మూడు సంవత్సరాలు పనిచేసిన వెంటనే స్థాన చలనం కల్పిస్తూ మరోచోట వారికి పోస్టింగులను కేటాయించడం పరిపాటి.*



శేరిలింగంపల్లి, జూన్ 22 (జనంసాక్షి) :





## స్కై ఫౌండేషన్ 279వ అన్నదాన కార్యక్రమం

హైదరాబాద్, జూన్ 22 (జనంసాక్షి) : రాష్ట్ర రాజధాని భాగ్యనగరంలో వివిధ ప్రాంతాల్లో రోడ్ల పక్కన ఫుట్ ఫుట్ పాత్ ల మీదనే జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులను గుర్తించి ఆహారం అందించాము. రోడ్ల పక్కన జీవనం సాగిస్తున్న నిరాశ్రయులను గుర్తించి ఆశ్రయం కలిపించి జీవనోపాధి పొందేలా కుటీరపరిశ్రమలను నెలకొల్పి శిక్షణ అందించి స్వయం ఉపాధి పొందేలా చర్యలు చేపట్టితే నిరాశ్రయులులేని తెలంగాణ రాష్ట్రంగా రూపుదిద్దుకుంటుంది. స్వచ్ హైదరాబాద్‌గా రాష్ట్ర రాజధాని మారుతుంది.

ఈ 279వ అన్నదాన కార్యక్రమంలో ప్రెసిడెంట్ వై.సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సేవసభ్యులు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి సమాయత్తం

**ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్న అధికారులు**

- గ్రామాల్లో పోటీకి సిద్ధమవుతున్న ఆశావాహులు
- పుంజుకుంటున్న సంక్షేమ పథకాల అమలు తీరు
- రైతు భరోసా నిధుల జమతో రైతుల కళ్ళలో ఆనందం

## చిన్న పిల్లలకు ఉచిత వైద్య శిబిరం

- ఆదరణ ఫౌండేషన్ రాందేవ్ ఆసుపత్రి సంయుక్తంగా వైద్య శిబిరం
- విశేష ఆదరణతో హర్షం వ్యక్తం చేసిన పిల్లల తల్లిదండ్రులు





## ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వాలు

- కనీస వసతులు లేక విద్యకు దూరమవుతున్న నిరుపేద విద్యార్థులు
- బోడుప్పల్లో 331వ వారం అంబేద్కర్‌కు జ్ఞానమాల
- ఉచిత పథకాల మీద ఉన్న సోయి..ఉచిత విద్యపై లేదు
- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య

# ఇందిరమ్మ రాజ్యం ప్రతి పెద వాడి ఇంట సౌభాగ్యం

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్



**ఇబ్రహీంపట్నం, జూన్ 22 (జనంసాక్షి):** ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడి ఇంట సౌభాగ్యం నెల కొందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధ గోని జంగయ్యగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మంచాల మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ అనాడు ఇందిరాగాంధీ ప్రధానమంత్రి పాలనలో గరిబ్ హటావో నినాదంతో ప్రతి పెద కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రధాన మంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీది అని అన్నారు. అదేదారిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్.రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి పాలనలో ఏ ఒక్క పెదవాడు పూరీ గుడిసెలో ఉండవద్దు అని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు,ఇందిరమ్మఇండ్లు, మంజూరు చేసిందని గుర్తు చేశారు. పెద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టీ పెద ప్రజలను అదుకున్నప్రభుత్వంకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంఅన్నారు.పదేండ్లపాలనంలో బిఅర్ఎస్ ప్రభుత్వం గతకాంగ్రెస్ పార్టీప్రభుత్వం స్వర్గీయ ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి పాలనలో ప్రవేశపెట్టినపథకాలే కాపికొట్టి సంక్షేమ పథకాలు అమలుచేశారు తప్ప పదేండ్ల పాలనలో ఏ ఒక్క కుటుంబానికి రేషన్ కార్డుకాని, ఇండ్లుకాని, మంజూరు చేయలేదని ఆన్నారు ,నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోఅర్హులైన ప్రతికుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు ,ప్రతి ఇంటికి 2వందల యూనిట్ల వరకు ఉచిత.విద్యుత్, వంటగ్యాస్ పై 5వందల రూపాయల సబ్సిడీ , రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ ,రైతులకు రైతు భరోసా, రుణ మాఫీ, వరిపంటకు మద్దతుధర క్వింటాలుకు 500 రూపా యల బొనస్ , రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు , కొత్త రేషన్ కార్డులు మంజూరు, పెద ప్రజల కోసం వైద్యం ఖర్చుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ,మహిళల కు ఉచిత బస్ ప్రయాణం, పేదింటి ఆడపడుచుల వివాహాలకు కళ్యా ణలక్ష్మి పథకం, ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలని గుర్తు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించు కుంటే గ్రామాలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతాయి అన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**చీర శ్రీనివాస్ కాప్రా, జూన్ 22 (జనంసాక్షి ) :** రాజకీయ నాయకులు తమ పదవుల కోసం ఉద్యమకారులను వాడుకుంటున్నారని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ అన్నారు. ఉద్యమకారులెవరూ అధైర్యపడవద్దని ఉద్యమించి మన హక్కులు సాధించుకుందామని శ్రీనివాస్ తెలిపారు. కాప్రా ప్రెస్ క్లబ్ లో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులను గుర్తించి మాకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వేలాది ఎకరాల భూములు ఉన్నాయని ఉద్యమకారులకు అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 1200 మంది బలిదానాలు చేశారని గుర్తు చేశారు. నాడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న యువకులు నేడు వయసు పైబడి అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమకారులను అన్నివిధాలుగా ఆదుకుంటామని చెప్పి 10 సంవత్సరాలు ప్రభుత్వంలో ఉన్నా ఉద్యమకారులను పట్టించుకోకుండా ద్రోహం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఉద్యమకారులకిచ్చిన హామీలు నెరవేర్చకపోతే మండల, జిల్లా స్థాయిలో ధర్నాలు నిర్వహించి రాష్ట్ర ఉద్యమకారుల పోరం ఆధ్వర్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లకు వినతి పత్రాలు అందిస్తామని, ఆ తర్వాత ఇందిరా పార్కు వద్ద ధర్నాకు దిగుతామని అప్పటికీ ప్రభుత్వం దిగిరాకపోతే చలో డిల్లీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి డిల్లీలో పెద్ద ఎత్తున ఉద్యమించి ధర్నా చేసి రాహుల్ గాంధీతో పాటు కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసి వినతి పత్రాలు అందిస్తామని చీమ శ్రీనివాస్ తెలిపారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకిచ్చిన హామీలు వెంటనే అమలు చేసి ఉద్యమకారులందరికీ ఒక్కొక్కరికి 250 గజాల ఇళ్ల స్థలాలు, 25 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పలువురు ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.




# శాస్త్రిపురం చైర్ల పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం



**రాజేంద్రనగర్,జూన్22(జనంసాక్షి):** రాజేంద్ర నగర్ నియోజకవర్గం మహిళలకు పల్లి డివిజన్ పరిధిలోని శాస్త్రి పురంలోని ఓ ప్లాస్టిక్ చైర్‌లో పరిశ్రమలు భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. మంటలను దట్టమైన పొగలు వ్యాపించడంతో గమనిం చిన కార్మికులు కొన్ని నిమిషాల్లోనే బయట కు పరుగులు తీసి ప్రాణాలు దక్కించుకు న్నారు. సమాచారం అందిన వెంటనే రంగంలోకి దిగిన అగ్నిమాపక ఆఫీసర్లు సిబ్బంది రెండు ఫైర్ ఇంజన్లతో ఫైర్ సిబ్బంది శ్రమించి ఏక దాటిగా మంటలను ఆర్పి వేశారు.మంటల్లో పూర్తి కాలిబూడిదైన ఐనా ప్లాస్టిక్ చైర్లతో భారీ గా ఆస్తి నష్టం సంబంధించిందని అంచనా వేస్తున్నారు.ఈ ప్రమాదం షార్ట్ సర్క్యూట్ వల్లనే జరిగిందని పోలీసులు అంచనా వేస్తున్నారు. ఈ ప్రమాద ఘటనతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లను ఉపసంహరించాలి

- రామావత్ సక్రు నాయక్



**హయత్ నగర్, జూన్ 22 (జనంసాక్షి):** కార్మిక హక్కులు కాపాడుకుందాం జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చెయ్యాలని కోరుతూ. జిహెచ్ఎంసి మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీ యూసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రామావత్ సక్రు నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మిక చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడాని నిరసిస్తూ, రద్దు చేసిన పాత ఇరవై తొమ్మిది కార్మిక చట్టాలను పునరుద్దించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐటీ యూసీ ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో రంగారెడ్డి జిల్లా మున్సిపల్ కార్మికులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం



**యాచారం, జూన్ 22 (జనంసాక్షి):** యాచారం మండలం అయ్యవారిగూడ గ్రామానికి చెందిన కొప్పు అశోక్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న బాల్యమిత్రులు 2001-2002 పదవ తరగతి బ్యాచ్ తన స్నేహితుడు కుటుంబానికి తమ వంతు ఏమైనా సహాయం చేయాలి పూనుకున్నారు. స్నేహమంటే బ్రతికుండగా చటపటలేసుకొని తినడం కాదు స్నేహితులు మరణించిన తర్వాత కూడా తన కుటుంబానికి అండగా ఉండాలని నిర్ణయించుకున్న బాల్యమిత్రులు తమతో పాటు చదువుకున్న మిత్రులందరికీ కలుపుకొని తోటి స్నేహితుడైన అశోక్ కుటుంబ సభ్యులకు అక్షరాల లక్ష రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించారు. భవిష్యత్తులో కూడా తమ పిల్లల చదువుల విషయంలో ఎలాంటి సహకారం కావాలన్నా చేయడానికి మేము సిద్ధంగా ఉన్నారని వారికి ధైర్యాన్ని కల్పించారు.తమ బ్యాచ్‌లో ఏ ఒక్కరికి ఆపద వచ్చినా సహాయం చేయడం లో ముందుటామని తెలిపారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొన్నారు.

## చిలుక నగర్ మాల సంఘం

# నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**ఉప్పల్ జూన్ 22 (జనంసాక్షి):** మాల సంఘం ప్రమాణ స్వీకారానికి హాజరు అయిన ఎమ్మెల్యే బండారి. నూతన అధ్యక్షుడు మాస శేఖర్ ,నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మాల సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దివంగత ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఆయన బాటలో నడుస్తూ ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని ఎమ్మెల్యే గారు అన్నారు.ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకులు , బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహా చండీయాగంలో

# పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు



**ఉప్పల్ జూన్ 22 (జనంసాక్షి):** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదివారం జరిగిన మహా చండీ యాగంలో ప్రత్యేక పూజలు చేశారు.ఉప్పల్‌లోని బీరప్పగడ్డకు చెందిన సల్ల రాజిరెడ్డి నివాసంలో మహా చండి యాగం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పరమేశ్వర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో బిక్కుమల అంజయ్య గుప్తా,బజారు జగన్నాథ్ గౌడ్ ,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి ,బుచ్చి రెడ్డి,తెల్కల మోహన్ రెడ్డి,ఆగం రెడ్డి, జనార్ధన్ రెడ్డి, పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం

## – మందుముల పరమేశ్వర్‌రెడ్డి



**ఉప్పల్ జూన్ 22 (జనంసాక్షి) :** సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన కి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కర్రోళ్ల బాలకృష్ణ ?1,40 లక్షలు,రావుల కిష్టమ్మ?60 వేలు ,సక్కుబాయి ?60 వేలు,ప్రియాంక రుద్రాజు ?42 వేలు ,నీరజ క్రైమా ?45 వేలు చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈగ ఆంజనేయులు ముదిరాజ్ , ఆగంరెడ్డి, లూకాస్, కాప్రా సాయిగౌడ్, అమరేశ్వరి గారు,కిరణ్‌గౌడ్, ఎస్‌వికిట్లు, బాలయ్య బాబు, మహేందర్ ముదిరాజ్,రాజునాయక్, ధర్మేందర్ నాయక్, సుజీత్ రెడ్డి శ్రీరాములు అన్నపు రెడ్డి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## బండారి రాజిరెడ్డి బాటలో నడుస్తా

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా జూన్ 22 (జనంసాక్షి) :** నిబద్ధత కలిగిన నాయకుడు తన సోదరుడు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి నీ కోల్పోవడం బాధాకరం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు అన్నారు. ఆదివారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని కృష్ణ రెడ్డి నగర్ బీ బంజారా కాలనీ) లో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బండారి రాజిరెడ్డి చిత్రప టానికి పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తన సోదరుడు దివంగత నేత బండారి రాజిరెడ్డి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివి అని ఆయన అన్నారు. తను కూడా తన సోదరుని బాటలో నడుస్తూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ జూన్ 22 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడి మెట్ల డివిజన్ పరిధిలోని వైష్ణవి ఎంక్లేవ్‌లో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించిన అమ్మవారి కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ భగవంతుని పూజించడం వలన మానసిక ప్రశాం తత లభిస్తుంది అన్నారు. వార్షికోత్సవాన్ని ఘనంగా ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రంగు వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చంద్ర శేఖర్, కోశాధికారి రాకేష్ కుమార్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం భవన నిర్మాణానికి కృషి చేస్తా

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ జూన్ 22 (జనంసాక్షి):** కురుమ సంఘం భవన నిర్మాణానికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం చిలుక నగర్ డివిజన్ పరిధిలోని బీరప్ప గడ్డ వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న భవన నిర్మాణం వద్ద జరిగిన పూజ కార్యక్రమంలో పాల్గొని నిర్మాణానికి సంబంధించిన పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్ కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# "ప్రభుత్వ విద్యా వ్యవస్థను" నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వాలు

- కనీస వసతులు లేక విద్యకు దూరమవుతున్న నిరుపేద విద్యార్థులు
- బోడుప్పల్లో 331వ వారం అంబేద్కర్ కు జ్ఞానమాల
- ఉచిత పథకాల మీద ఉన్న సోయి..ఉచిత విద్యపై లేదు
- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య



**బోడుప్పల్ 22 (జనంసాక్షి) :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 331వ ఆది వారం జ్ఞానమాల సమర్పించి అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యా విధానాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాలలో సరైన టాయిలెట్లు,తరగతి గదులు, తాగునీరు వంటి కనీస సౌకర్యాలు లేకపోవడంతో ఎంతోమంది నిరుపేదలు విద్యకు దూరమవుతున్నారని, ఉచిత పథకాలపై ఉన్న ధ్యాస ప్రభుత్వ పాఠశాలలపై లేకపోవడం అత్యంత బాధాకరమని,బడ్జెట్లో అరకొర నిధులు విడుదల చేసి ప్రభుత్వాలు చేతులు దులుపుకుంటున్నాయని నత్తి మైసయ్య మండిపడ్డారు. ఒకవైపు ప్రైవేట్ సంస్థలపై నియంత్రణ లేకపోవడంతో లక్షలాది రూపాయలు ఫీజులు చెల్లించలేని బడుగు బలహీన వర్గాల ప్రజలు మెరుగైన విద్యను అందుకోలేకపోతున్నారని,ఓట్ల కోసం, సీట్ల కోసం ఇబ్బడి ముబ్బడిగా అనవసర ఉచిత పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను సోమరులుగా తయారు చేయడంతో పాటు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దివాలా తీస్తున్నాయని, ఇకనైనా ప్రభుత్వాలు కళ్ళు తెరిచి ప్రజలకు మెరుగైన ఉచితంగా మెరుగైన విద్య, వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తే పేద మధ్యతరగతి ప్రజలు అభివృద్ధి చెందుతారని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన విద్యా హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకుంటారని ఆ దిశగా ప్రభుత్వాలు కృషి చేయాలని నత్తి మైసయ్య విజ్ఞప్తి చేశారు. ్యక్రమంలో రాపోలు శ్రీరాములు,గరుగుల యాకయ్య,బండారి సాయి,యేసు రాజు,బెక్కం శివ,చిల్ల అంజయ్య, బిఆర్ఎస్ అంబర్పేట్ మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ యూసఫ్, భవన నిర్మాణ సంఘం సభ్యులు ఓలేటి రామకృష్ణ,పరుచూరి బాలాద్రి, బి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మంలో అయ్యప్ప స్వామి భక్తులందరూ పాదయాత్రలో పాల్గొనాలి

- తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచ్‌ల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు, అయ్యప్ప పాదయాత్ర కమిటీ సభ్యులు అల్లం శ్రీనివాస్ రెడ్డి

**మొయినాబాద్ జూన్ 22 (జనంసాక్షి) :** సనాతన ధర్మంలో అయ్యప్ప మాల ధరించే భక్తులందరూ కులమతాలకు అతీతంగా పాదయాత్ర చేపట్టడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచ్‌ల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు, అయ్యప్ప పాదయాత్ర కమిటీ సభ్యులు అల్లం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం హిమాయత్ నగర్ సమీపంలో ఓ వ్యవసాయ క్షేత్రంలో తెలంగాణ రాష్ట్రంలోని ఆయా జిల్లాలకు చెందిన అయ్యప్ప పాదయాత్ర భక్తులు పెద్ద ఎత్తున సమావేశాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప మాలధారణ భక్తులందరికి ఆదర్శమన్నారు. పాదయాత్రలో పాల్గొనే సభ్యులందరూ సభ్యత్వ నమోదు తీసుకోవాలన్నారు. వివిధ జిల్లాల నుంచి హైదరాబాద్ నుంచి చేపట్టే ఈ పాదయాత్రలో పాల్గొనే అయ్యప్ప మాల ధరించే స్వాములందరూ ఐక్యమత్యంగా కలిసి మెలిసి పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేసుకుందామని పేర్కొన్నారు. పాదయాత్రతో పాటు హైదరాబాద్ నుంచి వెళ్లే మార్గం మధ్య నుంచి కేరళ వరకు ఆయా రాష్ట్రాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడులు ఆయా దేవాలయాల్లో బస చేసే సమయంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని ఇందుకుగాను పాదయాత్ర సంఘం ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకుంటూ



దేవాలయాలు, పాఠశాలలను అభివృద్ధి చేయడంలో మన కృషి ఉందన్నారు. దీనికి ఆర్థిక సహాయం ఉన్నప్పటికి అందరం సహకరించుకుందామన్నారు. అదే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అయ్యప్ప స్వాములు పాదయాత్రలో వెళ్తున్న వారికి చేదోడువాదోడుగా వెనువెంటు వారికి కృషి చేయాలని పేర్కొన్నారు. అదే విధంగా పాదయాత్రలో వెత్తున్న సభ్యులు ప్రమాద భీమా చేసుకున్న వారే అని వారికి ఎలాంటి ప్రమాదం జరిగిన భీమా అమలు చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో అల్లం శ్రీనివాస్ రెడ్డి, పవన్ నాయుడు, రాజశేఖర్ రెడ్డి, బుచ్చిబాబు, రమేష్, డాక్టర్ మోహన్, దేవేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## చిరుమర్తి రాజు తండ్రిని పరామర్శించిన రామ్మోహన్ రెడ్డి




**కూకట్ పల్లి, జూన్ 22(జనంసాక్షి):** గత కొంత కాలంగా కూకట్ పల్లి రాందేవ్ రావు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకులు చిరుమర్తి రాజు తండ్రి చిరుమర్తి సోమయ్య ను ఆదివారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా, కమ్యూనికేషన్ చైర్మన్, టిపిసిసి స్పోక్ పర్సన్ సామ రాంమోహన్ రెడ్డి పరామర్శించారు. సోమయ్య ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకునేలా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం సోమయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.

### యువకుడి ఆత్మహత్య

## ఓయో గదిలో ఉరివేసుకొని మరణం



**అల్వాల్, జూన్ 22 (జనంసాక్షి):** అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ఓయో గదిలో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 19వ తేదీన ఓంటరిగా వచ్చి ఓ గదిని అద్దెకు తీసుకున్న బండి శన్ముఖ (26) అనే వ్యక్తి, శనివారం ఉదయం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అల్వాల్ రవీంద్రనగర్‌కు చెందిన శన్ముఖ ఓ ప్రైవేట్ హెూటల్‌లో ఉద్యోగం చేస్తూ జీవిస్తున్నాడు. అప్పుల భారం కారణంగా మానసిక ఒత్తిడికి గురై ఈ చర్య కు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. అతని మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ

- వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కోళ్ల సురేష్



**దోమ జూన్ 22(జనంసాక్షి):** బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ –హైదరాబాద్ లో "సమాచార హక్కు చట్టం సాధన కమిటీ" రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి కమిటీ జాతీయ వ్యవస్థాపకులు డా.చంటి ముదిరాజ్ వచ్చారు.తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రవంతి చేతుల మీదుగా వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కోళ్ళ. సురేష్, ఉపాధ్యక్షులు షైక్ గౌస్,కార్యదర్శులు నరేష్, సాయిరామ్ ను నియమిస్తూ, నియామకం పత్రములు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోరాష్ట్ర,అన్నిజిల్లాలకమిటీఅధ్యక్షులు,కార్యదర్శులు, పాల్గొన్నారు.

## బొంరాస్ పేటలో ఐమాక్స్ లైట్లు ప్రారంభం



**బొంరాస్ పేట,జూన్ 22 (జనంసాక్షి):** మండల కేంద్రంలో ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి,కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తిరుపతిరెడ్డి సహకారంతో మంజూరైన ఐమాక్స్ లైట్లను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు గౌడ్ ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న విద్యుత్ వెలుగుల సమస్య నెరవేరింద న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.